విశాలాంధ్ర

అసంఘటిత రంగ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు

-ఈ-శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి - కలెక్టర్ నాగలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం: జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ గుర్తింపు కార్డులను పొందాలని కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఎన్నో ప్రయోజనాలు కల్గించే ఈ గుర్తింపు కార్డులను సచివాలయాలు లేదా కామన్ సర్వీసు సెంటర్ నుంచి ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా యూనివర్సిల్ అకౌంట్ నంబర్ (యుఏఎన్) కేటాయించి గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 4,15,142 మందికి ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేశామని, ఇంకా సుమారు 2,50,188 మందికి జారీ చేయాల్సి ఉందని తెలిపారు. వీరంతా తక్షణమే తమ పేర్లను ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రోజువారీ కూలీలు, కళాసీలు, హమాలీలు, రిక్షా కార్మికులు, మోటారు కార్మికులు, భవన నిర్మాణం, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేసేవారు, రైతు కూలీలు, చిన్న సన్నకార రైతులు, కౌలు రైతులు, మత్స్యకారులు, వీధి వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారు, చిన్న వ్యాపారస్తులు, జాతీయ ఉపాధిహామీ కూలీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తూ గౌరవ భృతి పొందే అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసేవారు, దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయం లేనివారు, కాంట్రాక్టు కార్మికులు, ప్రైవేటు సంస్థల్లో పనిచేసేవారంతా ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకొని, గుర్తింపు కార్డులను పొందవచ్చునని తెలిపారు. ఈ గుర్తింపు కార్డు కలిగిఉండి, ప్రమాద వశాత్తూ మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినట్లయినా, వారికి కేంద్ర ప్రభుత్వం రూ.2లక్షలు ఆర్థిక సాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విధంగా 2022 మార్చి 31లోగా మరణించిన, శాశ్వత అంగవైకల్యం పొందిన వారి ధరఖాస్తులను, డిఆర్‌డిఏ పిడి, ఉప కార్మిక కమిషనర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ, జిల్లా ఎస్‌పిలతో కూడిన కమిటీ పరిశీలించి, వాటిని అప్లోడ్ చేసే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ఈ శ్రమ్ గుర్తింపు కార్డు కలిగిఉన్న అసంఘటిత కార్మికులు రేషన్ కార్డు లేకపోయినట్లయితే, వెంటనే రేషన్ కార్డును జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. దీనిప్రకారం జిల్లా పౌర సరఫరాల శాఖకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. దీనికోసం గ్రామ సచివాలయాల ద్వారా రేషన్ కార్డులు లేని అసంఘటిత రంగ కార్మికులు, వలస కార్మికుల వివరాలను సేకరించి, పౌర సరఫరాల శాఖకు అందజేయాలని, గ్రామ వార్డు సచివాలయాల ఇన్‌ఛార్జి అధికారిని ఆదేశించామని తెలిపారు. అలాగే ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, రేషన్ కార్డులను ఇప్పించేందుకు కృషి చేయాలని కార్మిక శాఖను ఆదేశించారు. ఈ శ్రమ్ గుర్తింపు కార్డులు కలిగిఉన్నవారు ప్రధానమంత్రి శ్రమ యోగి మాన్ ధన్ పథకం (పిఎంఎస్‌వైఎం) ద్వారా పించన్ సదుపాయాన్ని కూడా పొందవచ్చునని సూచించారు. బహుళ ప్రయోజనాలను కల్గించే ఈ గుర్తింపు కార్డులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవాడానికి ఆధార్ నంబర్, ఆధార్ లింక్ అయిన సెల్ నంబరు, బ్యాంకు అకౌంట్ వివరాలను సచివాలయంలో సమర్పించి పొందవచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు కార్మిక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

గొంపకృష్ణ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు అరగుండుతో నిరసన

విశాలాంధ్ర- శృంగవరపుకోట : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా శృంగవరపుకోటలోని ఆకుల డిపో వద్ద తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో అరగుండుతో టీడీపీ కార్యకర్తలు సిమ్మ అప్పారావు, కిషోర్ తదితరులతో కలిసి 23వ రోజు రిలే నిరసన దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా గొంప క్రిష్ణ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ముందుచూపుతో ఐటి రంగాన్ని అభివృద్ధి పర్చి వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారంతా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుని ఖండిస్తూ శాంతియుత నిరసనలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబునాయుడుకు, తెలుగుదేశం పార్టీకి మన సామాజికవర్గం అండగా నిలవాలని వారు కోరారు. ఈ రిలే నిరాహారదీక్షలో టీడీపీ సీనియర్ నాయకులు రాయవరపు చంద్రశేఖర్, జుత్తాడ రామసత్యం, ఆడారి ఉమామహేశ్వరావు, గనివాడ సన్యాసినాయుడు, ఎం.మంగరాజు, ఇందుకూరి శ్రీనిరాజు, బంగారి నాయుడు, శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న రాష్ట్ర స్థాయి, టీడీపీ విశాఖ పార్లమెంటరీ, నియోజకవర్గ పరిధిలో ఉన్న టీడీపి నాయకులు, ఐదు మండలాల మండల పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, వివిధ హెూదాల్లో గల మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, క్లస్టర్, యూనిట్ ఇంఛార్జిలు, బూత్ కోఆర్డినేటర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యదర్శులు, వివిధ హెూదాల్లో ఉన్న అనుబంధ నాయకులు, టీడీపీ అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

అవినీతి చక్రవర్తి జగన్ ను జైలుకు పంపాలి

విశాలాంధ్ర-చీపురుపల్లి: అవినీతి చక్రవర్తి జగన్ ను జైలుకు పంపాలని టిడిపి నాయకులు వెన్నె సన్యాసినాయుడు అన్నారు. చీపురుపల్లి లో గురువారం చంద్రన్న అక్రమ అరెస్ట్ కు నిరసనగా గుర్ల మండలం నడుపూరు గ్రామ టిడిపి నాయకులు మంత్రి అప్పలనర్సమ్మ, రాచర్ల నారాయణ రావు, కోట్ల రాములమ్మ, కరిమజ్జి కృష్ణ, చెల్లూరు నారాయణ రావు, గుంపల్లి కృష్ణ, నడుపూరు రామారావు, చెల్లూరి గౌరి, బొత్స గౌరి, కర్రోతు సుజాత, కోట్ల అప్పయ్యమ్మ, కరిమజ్జి సన్యాసమ్మ, పెనుమజ్జి వరహాలమ్మా, నడుపూరు సత్యవతి, మంత్రి పార్వతి, కోట్ల అప్పయ్యమ్మ, కనిమెరక పాపమ్మ, కర్రోతు కామమ్మ, కర్రోతు సన్నమ్మ, కోట్ల అప్పయ్యమ్మ తదితరులు దీక్ష చేశారు. ఈ సందర్భంగా సన్యాసి నాయుడు మాట్లాడుతూ దేశం లో అత్యధిక అవినీతి కేసులు ఉన్న నాయకుడు జగనే అని అన్నారు. అక్రమంగా లక్షలు కోట్లు సంపాదించినది జగనే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అప్పలనాయుడు,దన్నాన సూరప నాయుడు,అరతి సాహు,వర్మ రాజు,గవిడి నాగరాజు,మీసాల నవీన్,నాగులపల్లి నారాయణ రావు, రేవల్ల మల్లేశ్వర రావు, గడుల అప్పలస్వామి, గిడిజాల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ మళ్ళీ అధికారంలోకి రావాలంటే ప్రతి ఒక్కరూ కష్టపడాలి

ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య

విశాలాంధ్ర-దత్తిరాజేరు : కోమటిపల్లి వద్ద ఉన్న కళ్యాణ మండపంలో గురువారం మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున ఆధ్వర్యంలో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు,కన్వీనర్లు, గృహసారథులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా గజపతినగరం శాసన సభ్యులు బొత్స అప్పల నరసయ్య, ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ మళ్ళీ అధికారం లోకి రావాలంటే ప్రతీ ఒక్కరూ కష్టపడాలని అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మనంచేసే అభివృద్ధి కార్యక్రమాలను ఈ నెల 13 నుండి నెలరోజులు పాటు జరుగుతుందని ఏపీ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా మన గ్రామానికి ఇన్ని కోట్లు విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, ఎంత మందికి వచ్చాయని డిస్ప్లేలో చూపించాలన్నారు. ఈ గ్రామానికి 10 మంది డాక్టర్లు వస్తారని ఎవరైతే పేషెంట్లు ఉన్నారో వారందరికీ తనిఖీలు నిర్వహించి మందులివ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమం లో ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు, జడ్పిటిసి రౌతు రాజేశ్వరి, బీసీ సెల్ అధ్యక్షులు మంత్రి అప్పలనాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ మండల శ్రీనివాసరావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కదుబండి రమేష్‌నాయుడు జిల్లా టెలికాం డైరెక్టర్ దత్తి చిరంజీవి, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

ఎంత సమయమైనా ప్రతి ఒక్కరికీ తనిఖీలు తప్పనిసరి

విశాలాంధ్ర-దెంకాడ/పూసపాటిరేగ: జగనన్న ఆరోగ్య సురక్ష కాంప్ లకు వచ్చిన ప్రజలందరికి ఎంత సమయమైనా తప్పకుండా తనిఖీలు చేసే పంపాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పూసపాటి రేగా మండలం గుంపామ్ లో, డెంకాడ మండలం బొడ్డవలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన సురక్ష శిబిరాలను తనిఖీ చేశారు. పూసపాటి రేగ గుంపామ్ లో 364 మంది నమోదు చేసుకున్నారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు. వైద్యులతో మాట్లాడుతూ ఏడు రకాల పరీక్షలను నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేయాలని, అవసరమైన వారికి కేస్ షీట్లను అందించాలని తెలిపారు. శిబిరాల్లో ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైనవారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేసారు. బోడ్డవలస శిబిరంలో 300 మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.భాస్కర రావు, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి, పూసపాటి రేగా ఎం.పి.డి.ఓ రాధిక, తహసీల్దార్ భాస్కర రావు, ఎం.పి.పి కల్యాణి, వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. దెంకదా మండల తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎం.పి.డి.ఓ స్వరూప రాణి, ఎం.పిపి బంటుపల్లి వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్‌ఏ-2 ప్రశ్నాపత్రాల సరఫరా చేయకపోవడం దారుణం

ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-బొబ్బిలి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రస్తుతం విద్యార్థులు లకు నిర్వహిస్తున్నటువంటి ఎఫ్ఏ 2 పరీక్షలు విద్యార్థులు సామార్థ్యాన్ని పరీక్షించేవిగా కాకుండా ఉపాధ్యాయులు సహనాన్ని పరీక్షించేలా ఉన్నాయని చర్యలను ఖండించారు. ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థుల నుంచి సుమారు 100 రూపాయలకు పైగా వసూలు చేసి ప్రశ్నాపత్రాలు ఇవ్వకపోవడం దారుణమని అన్నారు.ఎన్నడూ లేని విధంగా సెల్ఫోన్లో ప్రశ్నపత్రాలు చూసి బోర్డుపై చేతితో రాసి పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వం సూచించడం అంతటి కన్నా దౌర్భాగ్యమైన పరిస్థితి మరొకటి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనివలన విద్యార్థులు చూసి రాతలకు అలవాటు పడతారని ఆరోపించారు . విద్యార్థుల ఉపాధ్యాయులు పలు అవస్థలు పడుతున్నారని తెలిపారు.జగన్ మోహన్ రెడ్డి విద్య కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ టీచర్లకు సక్రంగా జీతాలు చెల్లించలేక మరోవైపు విద్యార్థులకు అవసరమైన ప్రశ్న పత్రాలకు కూడా ముద్రణ చేసి ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొస్తాయని చెప్పడం ఇదేనా మార్పు అంటే ఇలాంటి మార్పులను తీసుకురావడం ఎంతో హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఇకపై నుంచి విద్యార్థులకు ప్రశ్నాపత్రాలు ప్రభుత్వమే ముద్రణ చేసి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో స్కూల్లో కాలేజీ విద్యార్థులకు ఇచ్చి పరీక్షల నిర్వహించాలని లేనియెడల భవిష్యత్తులో ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

చంద్రబాబు ను తక్షణం విడుదల చేయాలి

బాబు తో మేము సైతం రిలే నిరాహారదీక్షలోఒంటికాళ్లపై దీక్ష

విశాలాంధ్ర-మెంటాడ: మెంటాడ మండలం బుచ్చిరాజుపేట గ్రామం లో గురువారం అక్రమంగా అరెస్ట్ చేసిన చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్సీ గుమ్మడి సంధ్యారాణి అన్నారు. చంద్రబాబు తో మేము సైతం రిలే నిరాహారదీక్ష కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు అధ్వర్యంలో ఒంటికాళ్లపై నిల్చొని నిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ రాజకీయ కక్షపూరితంగా చేయనినేరానికి అక్రమంగా, అన్యాయంగా ఎటువంటి సాక్ష్యాధారాలు లేకుండా, ముందస్తు నోటీసులు లేకుండా సిఐడి అధికారులు అరెస్టు చేసి రిమాండ్ విధించడం అమానుషమని ఆయన పేర్కొన్నారు. యువగళంద్వారా నారా లోకేష్ పాదయాత్ర కు జనసందోహం చూసి, చంద్ర బాబు నాయుడు ప్రచారం లో విశేష స్పందనను చూసి ఓర్వలేని జగన్ కక్షపూరితంగా ఎఫ్ఐఆర్ లో చంద్రబాబు పేరు లేకపోయినా ఉద్దేశ్యం పూర్వకంగా అర్ధరాత్రి వేళ అరెస్టు అమానుషమని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమం లో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చలుమూరి వెంకటరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి గెద్ద అన్నవరం, రెడ్డి రాజగోపాల్, సిరిపురం గురునాయుడు, గుమ్మడి సింహాచలం, కొరిపిల్లి చిన్నం నాయుడు,గెద్ద కాశి నాయుడు కొరిపిల్లి అప్పలరాజు జి.టి.పేట హైస్కూల్ చైర్మన్ వెన్నెల స్వామి నాయుడు యువతీయువకులు ,గ్రామ పెద్దలు పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

గడప గడపలో ఎమ్మెల్యేకు జనాధరణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని కొండగంగుబూడి శివారు గ్రామాలైన దిబ్బపాలెం, బంగారయ్య పేట, ఎస్ కోట సీతారాంపురంలో మూడో రోజుతో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగిసింది. స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలపై విపులంగా వివరించగా జనం ఆయనకు నీరాజనం పట్టారు. అక్కడి ప్రజలు తాగు నీరు, విద్యుత్ వంటి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే సాను కూలంగా స్పందిస్తూ త్వరలో వాటన్నిటిని పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యేను వెన్నంటి నడిచిన పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపుల సత్యనారాయణ, మండల అధ్యక్షులు ముమ్ములూరి జగ్గిబాబు, ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వైస్ ఎంపీపీ అడపా ఈశ్వరరావు, సర్పంచ్ గలారి బంగారయ్య, సచివా లయం సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ వాలంటీర్లు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

I.A. NOTICE
IN THE HONOURABLE COURT OF JUNIOR CIVIL JUDGE, SRUNGAVARAPUKOTA.
O.S. 49/2023 I.A. 664/2023.
Between:
Sri Bhumireddi Sattibabu, ..Petitioner.
And: Sri Gogada Ramakrishna ..Respondent
TO.
Sri Gogada Ramakrishna s/o late Sanyasayya, Santhagavirampeta village, Srungavarapukota mandal in Vizianagaram dist.,
Hg.18-10-2023.
Whereas the above named petitioner has instituted the above petition against you U/O 38 rule 05 OF CPC for attachment of petition schedule property and so you are here by noticed to appear in the above said court in person or by a pleader duly instructed and to answer all questions relating the above petition, on this 18 day of October 2023 at 10-00 A.M in the above said court for your appearance, in the default of your appearance on above said date, the petition will be herad and determined in your absence as exparty.
R.SATYANARAYANA,
ADVOCATE
SRUNGAVARAPUKOTA :
CELL 9959234766.

రామారాయుడు రోడ్డు పనులకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల శంకుస్థాపన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలో కోటి 50 లక్షల రూపాయలతో నిర్మించనున్న రామారాయుడు రోడ్డు పనులకు గురువారం ఉదయం డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి శంకుస్థాపన చేశారు. వాణిజ్య కూడలిగా పేరున్న రామారాయుడు రోడ్డు ఏర్పాటు కావడంతో వ్యాపార వర్గాల్లో ఆనందం వెల్లివెరిసింది. కోలగట్ల రాకను పురస్కరించుకుని పిడబ్ల్యు మార్కెట్ ప్రాంత వ్యాపారస్తులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ నగర అధ్యక్షుడు ఆశపు వేణు మాట్లాడుతూ నగరవాసులకు, వ్యాపార మార్గానికి ప్రధాన రహదారైనా రామారాయుడు రోడ్డు పనులకు శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందన్నారు. కోటి 50 లక్షల రూపాయలతో 987 మీటర్ల పొడవున్న రహదారిని ఏర్పాటు చేయడంతో వివిధ వర్గాల్లో హర్షం వ్యక్తం అయిందన్నారు. ఇప్పటికే నగరంలో ప్రధాన రహదారులన్నీ కొత్త రూపును సంతరించుకుంటున్నాయన్నారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రత్యేక దృష్టితో ప్రధాన రహదారులు అభివృద్ధి చేస్తున్నారన్నారు. అలాగే ప్రధాన జంక్షన్లు కొత్త అందాలను తో దర్శనమిస్తున్నాయన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు రహదారుల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాపుగంటి ప్రకాష్ మాట్లాడుతూ తాము కోరిన వెంటనే అభివృద్ధి పనులకు సుముఖత వ్యక్తం చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అభినందనీయులన్నారు.నగరం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేషన్ స్థాయికి తగ్గట్లు అభివృద్ధి జరగడంతో అన్ని ప్రాంతాలు ఆకర్షణీయంగా మారుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, కమిషనర్ ఆర్ శ్రీ రాముల నాయుడు, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కేదారశెట్టి లక్ష్మణమూర్తి, వైసీపీ నాయకులు కుమ్మరిగంటి శ్రీనివాసరావు, యడ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

విశాలాంధ్ర-మక్కువ: మక్కువ మండలంలో డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొరకు మండల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అందరూ స్పష్టంగా పార్టీకి కృషి చేయాలని.. పార్టీని ముందుకు నడపాలి పార్టీ గెలుపుకను అందరూ సమిష్టిగా కృషి చేయాలి మా నమ్మకం నువ్వే జగన్ ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష జగన్ అన్న మా భవిష్యత్తు ఎందుకు ఆంధ్రకు జగన్ కావాలి అని అంశంపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో మర్రి పారమ్మ జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మామిడి రంగు నాయుడు సర్పంచులు ఎంపీటీసీలు వాలంటరీలు కన్వీనర్లు గృహ సారథులు సచివాలయ సిబ్బంది, కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్మెంట్ లో ఉచిత శిక్షణ : ఐటీడిఏ పిఓ

విశాలాంధ్ర-పార్వతీపురం: హోటల్ మేనేజ్మెంట్‌లో ఉచిత శిక్షణ కల్పించడం జరుగుతుందని పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్ తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తిరుపతిలో భారత పర్యాటక శాఖ మరియు ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న స్టేట్ ఇన్స్టిట్యూట్ అఫ్ హోటల్ మ్యానేజ్మెంట్ కేటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రిషన్‌లో ఉచిత శిక్షణ నిర్వహిస్తుందని ఆయన వివరించారు. రాష్ట్రంలోని గ్రామీణ యువతీ, యువకులకు శిక్షణ, ఉద్యోగ ఉపాధి కల్పన నిమిత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ(ఏపీ ఎస్ఎస్‌డీసీ), సీడాప్ (ఎస్ఈఈడీఏపీ) ఆధ్వర్యంలో దీనదయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (డిడియుజికెవై) ద్వారా తిరుపతిలోని స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూటల్ మ్యానేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ మరియు అప్లైడ్ న్యూట్రిషన్ (ఎస్ఐహెచ్ఎంసీటి) లో నైపుణ్య కళాశాల స్థాపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. తిరుపతి కళాశాలలో డెమీ చెఫ్ ద పార్టీ (4 నెలల వ్యవధి), రెస్టారెంట్ కెప్టెన్ (3 నెలల వ్యవధి) కోర్సులలో ఉచిత శిక్షణ ఇస్తామన వివరించారు. ఒక్కొక్క కోర్సుకు అర్హులైన 30 మంది యువతకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఇంటర్మీడియట్, ఐటిఐ ఉత్తీర్ణులై, 18 నుండి 28 సంవత్సరాల వయస్సు కలిగిన అభ్యర్థులు అర్హులని ఆయన చెప్పారు. శిక్షణ పొందే అభ్యర్థులకు ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పిస్తామన్నారు. నిరుద్యోగ గిరిజన యువతీ యువకులు ఈ దావకాశాన్ని వినియోగించుకుని తద్వారా ఉపాధి అవకాశాలు పొందాలని కోరారు.

అభివృద్ధి, సంక్షేమం గూర్చి వివరించండి... : పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు గుర్తు చేస్తూ మళ్లీ జగనన్న ఎందుకు రావాలో ప్రజలకు చైతన్య పరచాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి వైసిపి కేడర్ కు దిశానిర్దేశం చేశారు. గురువారం కురుపాం లో" మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్ రాజు ఆధ్వర్యంలో "జగనన్న మళ్ళీ ఎందుకు రావాలి"అనే అంశంపై పార్టీకేడర్ కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి మాట్లాడుతూ ప్రతీ నిరుపేద ఆర్థిక అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలు రూపొందించి ప్రతిగడపకూ సంక్షేమ పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ప్రతీఒక్కరికీ చేకూరిన మేలు గుర్తింపు చేసి జగనన్న మళ్ళీ ఎందుకు రావాలో వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి. పద్మావతి ,జడ్పీటీసీ సుజాత,జడ్పీ కోఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, మాజీ ఎఎంసి చైర్మన్ నిమ్మల. వెంకటరావు. మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్ ,మాజీ ఎంపీపీ ఇందిరా కుమారి ,సర్పంచ్ సుజాత ,వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భాసూరు వారి వీధి సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

విశాలాంధ్ర-పాలకొండ: నగర పంచాయతీ పరిధిలోని భాసూరు వారి వీధి సచివాలయం పరిధిలో 10,13,18 వ వార్డు జెట్టివారివీధి, యాత వీధి, పండా వీధి, వైట్ హౌస్ జంక్షన్ లో గడప గడపకు - మన ప్రభుత్వం కార్యక్రమం లో ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే గడప గడప కు వెళ్లి ప్రభుత్వం ఈ మూడేళ్ల కాలంలో అందించిన సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు ప్రభుత్వం వచ్చాక కలిగే మేలును వారికి వివరించి ప్రభుత్వ పనితీరు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు తమకు జగన్ ప్రభుత్వం వచ్చాక చాలా మేలు జరిగింద ని ఎమ్మెల్యే కళావతి కి తెలిపారు. ప్రతి ఒక్కరు ఎమ్మెల్యే కళావతి కి, ఎమ్మెల్సీ విక్రాంత్ మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మరియు ఎమ్మెల్సీ లతో పాటు వైస్ ఛైర్మన్ రౌతు హనుమంతరావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్స్ నీలాపు శారదా శ్రీనివాసరావు, వెలమల మన్మధ రావు, కడగల అనూరాధ వెంకటరమణ, తుమ్మగుంట అనూష శంకర్ రావు, తూముల కళావతి లక్ష్మణరావు, భాసూరు కాంతారావు, పల్లా ధనలక్ష్మి భాను, దుప్పాడ పాపి నాయుడు, కొడెం సాయికృష్ణ బాబీ, కొంచాడ అరుణ్, కొరికాన గంగు నాయుడు, కిల్లారి మోహన్, ఆకుల మల్లీశ్వరికుమార్, చంద్రమౌళి, దుంపల చిన్ని, రెడ్డి కేశవరావు, లిల్లీ పుష్పనాథం, జె. మోహన్, టేకి రామకృష్ణ, యన్. గణపతి, 10వ వార్డ్, 13 వార్డ్ 18 వ వార్డ్ ల పెద్దలు, నగర పంచాయతీ సిబ్బంది, వార్డ్ సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

జోన్ లో ఉన్న అన్ని ఖాళీలను తక్షణమే పూర్తి చేయాలి

ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో విజయ నగరం జోన్ పరిధిలో ఉన్న అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని ఎంప్లాయిస్ యూనియన్ పార్వతీపురం జిల్లా అధ్యక్షులు మరిపి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.గురువారం స్థానిక డిపో గేటు వద్ద ఉద్యోగ డిమాండ్స్ ను ప్లే కార్డులతో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ ఏ ఎస్ ఇంక్రిమెంట్లు అన్ని స్టేజిలో అర్హత ఉన్నటువంటి వారికి ఇప్పించాలని, సర్కులర్ నెంబర్ 1/2019 ని పూర్తి స్థాయిలో అమలుచేయాలని,క్యాడర్ స్ట్రెంత్ మీద వివిధ డిపోల నుంచి వచ్చినటువంటి ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని, గ్రేడ్ వన్ ఇంక్రిమెంట్స్ ఏరియర్స్ చెల్లించాలని, అన్ని డిపోలలో డ్రైవర్ కండక్టర్ల డ్యూటీ చార్ట్ లు తక్షణమే వెయ్యాలని, జోన్లో ఇవ్వవలసినటువంటి ప్రమోషన్స్ అన్ని కేటగిరీలు వారిగా ఇవ్వాలని, స్పేర్ పార్ట్స్ సప్లై చేసి గ్యారేజీ ఉద్యోగస్తులకు చార్ట్ వెయ్యాలి. అలాగే అన్ని గ్యారేజీలోనూ రెస్ట్ రూములు మెరుగు పరచాలని, డ్రైవర్స్ కు బలవంతంగా టిమ్ము లు ఇచ్చి డ్రైవర్ ఉద్యోగం కండక్టర్ ఉద్యోగం బలవంతంగా చేయించే విధానాన్ని విరమించు కోవాలని, వన్‌మాన్ సర్వీస్ ను రద్దుచేసి కండక్టర్లు ను,పంపించాలని, మహిళ ఉద్యోగులకు ఖచ్చితంగా నెలకి మూడు రోజులు రుతుక్రమణ లీవ్ ఇచ్చే విధంగా తగు ఆదేశములు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిపో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు డి ఏ నాయుడు, కె నర్సింగ్ రావు పలువురు కండక్టర్లు డ్రైవర్లు సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా స్వాధీనం

-పలువురు వ్యక్తులపై కేసు నమోదు

-ఎస్ఈబి సీఐ ఉపేంద్ర

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విక్రాంత్ పాటిల్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు నాటు సారా రవాణా పై దాడులు నిర్వహించి నాటు సారాను స్వాధీనం చేసుకొని పలువురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ ఎల్ ఉపేంద్ర తెలిపారు.ఒడిషా రాష్ట్రం నుండి ఆంధ్రా ప్రాంతానికి నాటు సారా రవాణా జరుగుతుందన్న సమాచారంతో పార్వతీపురం మండలం కొత్తూరు గ్రామ సమీపంలో కొండ మార్గాన వస్తున్న నాటు సారా క్యాన్లు తో ఉన్న ద్విచక్ర వాహనంను వెంబడించగా కొంత దూరం లో సిబ్బందిని చూసి సారాను విడిచిపెట్టి పారిపోవడం జరిగిందన్నారు.సదరు ద్విచవాహనంను సీజ్ చేసి 120 లీటర్ల నాటు సారా ను స్వాధీనం చేసు కుని దర్యాప్తు చేపట్టి పార్వతీపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పీడికమాలు మెల్లిక మధు అను వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పార్వతీపురం మండలం చందలింగి డామ్ సమీపంలో నీలగిరి తోటలో తుప్పల మాటున రవాణాకు సిద్ధంగా ఉంచిన 320 లీటర్ల నాటు సారా క్యాన్లను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టి ఒడిషా రాష్ట్రానికి చెందిన దూరువలస గ్రామ నివాసి హిమరిక వెంకటి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పార్వతీపురం పట్టణం రెల్లివీది చెందిన కొందరు అనుమానితులను గుర్తి%శీ%చడమైనదనిత్వరలో సదరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందన్నారు.ఈ దాడుల్లో డి టి ఎఫ్ ఇన్స్పెక్టర్ సతీష్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్లు ఎల్.ఉపేంద్ర, సతీష్, యస్ఐలు జే.రాజశేఖర్, వి వి రమణ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు టొంపలపాడులో జగనన్న సురక్ష

విశాలాంధ్ర-కురుపాం: మండలం లోని తిత్తిరి పంచాయతీ టొంపలపాడులో జగనన్న సురక్ష కార్యక్రమంనిర్వహించనున్నారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి హాజరు కానున్నారు. మండలం లోని ప్రజాప్రతినిధులు అందరూ పాల్గొనాలని మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఐ.గౌరీశంకర్ ప్రకటన ద్వారా కోరారు.

నేడు వీరఘట్టంలో జేఎఎస్ రద్దు

పార్వతీపురం : వీరఘట్టం మండలంలో శుక్రవారం కలెక్టర్ నేతృత్వంలో నిర్వహించనున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమంను రద్దు జరిగిందని జిల్లా రెవిన్యూ అధికారి జె వెంకట రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జెఎఎస్ కార్యక్రమం జరుగుతున్నందున రద్దుచేయడం జరిగిందన్నారు. దీనిని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

స్వచ్ఛందంగా రహదారి మరమ్మతులు చేపట్టిన మంత్రజోల గ్రామస్తులు



విశాలాంధ్ర -కురుపాం: వందలాది వినతులు అందించి విసిగిపోయిన గిరిశిఖరమైన మంత్రజోల గిరిజనులు ఇంటింటికీ చందాలు పోగుచేసి అర్థాంతరంగా నిలిచి పోయిన నాలుగు కిలోమీటర్ల రహదారి రహదారి కి మరమ్మతులు చేపట్టారు. గుమ్మలక్ష్మీపురం మండలం లోవముఠాలోని గిరిశిఖరమైన మంత్రజోల అభివృద్ధి కి ఇంకా ఆమడదూరంలోనే ఉందని చేప్పక తప్పదు. ఈసందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత్యంతరం లేని పక్షంలోస్వచ్ఛందంగా రహదారి మరమ్మతులు చేపడుతున్నామని ఎగువ మంత్రజోల గ్రామస్తులు తెలిపారు. గతంలో రహదారి అర్ధాంతరంగా ఆగి పోవటం...కోతకు గురైన రహదారి ని చందాలు పోగుచేసి జెసిబి సహాయంతో, శ్రమదానంతో రహదారి మరమ్మతులు చేపడుతున్నామని తెలిపారు.. గతంలో కలెక్టర్ హరిజవహర్ లాల్ మంత్రజోల గ్రామస్థులకు ఇచ్చిన హామీలు బుట్ట దాఖలయ్యాయని వారంతా ఆవేదన వ్యక్తంచేశారు .ఐటిడిఎ పిఓ చొరవ తీసుకుని శాస్వితంగా బి.టి రహదారి నిర్మాణం చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు రిమాండుపై ఆందోళన

విశాలాంధ్ర-పార్వతీపురం: టీడీపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయక పలుసార్లు రిమాండ్ పొడిగింపువల్ల టీడీపి కుటుంబ సభ్యులలో ఆందోళన పెరుగుతుందని టీడీపీ నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్‌చంద్ర అన్నారు. గడచిన 26రోజులుగా టీడీపి అదినేత చంద్రబాబు నాయుడుకు సంఘీభావం తెలియజేస్తూ రకరకాలుగా నిరసనలు తెలియజేస్తున్నామని, టీడీపీతో పాటు జనసేన ఈ నిరసనలకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. రానున్న సాధారణ ఎన్నికలలో టీడీపీ అధినేత చంద్రబాబును గెలిపించడం కోసం అంతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆయనతో పాటు పలువురు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఆంధ్రాకు సీఎం జగన్ అవసరం ఎందుకంటే సమావేశం నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుమీద గల కళ్యాణ మండపంలో"ఆంధ్రాకు సీఎం జగన్ అవసరం ఎందుకంటే" అన్న కార్యక్రమంను ఎమ్మెల్యే అలజింగి. జోగారావు ఆధ్వర్యాన నిర్వహించబడునని మండల వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు తెలిపారు. గురువారం బగ్గందొరవలస గ్రామంలోజరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్యే జోగారావుతో కలిసికార్యక్రమానికి సంబందించిన సమాచారాన్ని తెలియజేశారు. మండలంలోని ప్రజాప్రతినిధులు,నాయకులు, గ్రామ నాయకులు,సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ముఖ్యనేతలు తప్పని సరిగా హాజరుకావాలని కోరారు.

జగనన్న ఆరోగ్యసురక్ష రోగుల పాలిటవరం

బగ్గం దొరవలసలో 487 మందికి వైద్యసేవలు

విశాలాంధ్ర-సీతానగరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అత్యంత ప్రతిష్టా త్మకంగా ప్రారంభంచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిటవరమని పార్వతీపురం ఎమ్మెల్యే జోగారావు, పార్వతీపురం ఆర్డీఓ హేమలతలు తెలిపారు. గురువారం మండలంలోని బగ్గందొరవలస గ్రామ సచివాలయంలో జగనన్న అరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభం చేశారు.శిబిరం వద్ద ఏర్పాటుచేసిన ఐదు కౌంటర్ల ద్వారా అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. 487 మందికి పైగా రోగులకు వైద్యసేవలు అందించారు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జెఏఎస్ హెల్త్ క్యాంప్ లకు రెండువారాల ముందుగానే వైద్య సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఇంటిం టి ఆరోగ్య సర్వే ప్రారంభించి పూర్తిచేసి అవసరమైన వారికి టోకెన్లు అందజేశారని తెలిపారు.18ఏళ్లు దాటినవారికి బిపి షుగర్ పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు. గురు వారం నిర్వహించిన వైద్య శిబిరంలో సీతానగరం పిహెచ్సి వైద్యులు శిరీష, ఉషారాణి, విశాఖ కేజీహెచ్ ఆసుపత్రి నుంచి విచ్చేసిన ఇద్దరు స్పెషలిస్ట్ వైద్యులు సుభిధ, భవ్యశ్రీ, డెంటిస్ట్ ఎన్ సాయికుమార్, డాక్టరు ప్రభుతేజలు తనిఖీలు నిర్వహించి మందులు అందజేశారు.కంటి పరీక్షలు కూడా చేపట్టారు.అంగన్వాడీ సిబ్బంది పౌష్టికాహారం స్టాల్ ఏర్పాటు చేయగా ఐసీడీఎస్ పిఓ సుగుణ, సూపర్ వైజర్ పూర్ణిమ, సిబ్బంది పాల్గొని శిబిరానికి వచ్చే వారికి పోషకాహారం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బలగ రవనమ్మ, జడ్పీటీసీ మామిడి బాబ్జి, తహశీల్దార్ ఎన్వీ రమణ,ఎంపిడిఓ మహేష్ రెడ్డి, ఈఓపిఆర్డీ వర్మ, ఎంఈఓ వెంకటరమణ, ఆర్ ఐ శ్రీనివాసరావు, సిహెచ్ఓ ఎన్వీ రమణ, హెచ్ వి భవానీ, హెచ్ఎస్ శర్మ, సర్పంచు లు నారాయణరావు, ఎన్ సుశీల రామకృష్ణ, నాయకులు బొంగు చిట్టిరాజు, పోల ఈశ్వరనారాయణ, తెంటు వెంకట అప్పల నాయుడు, కురమాన శ్రీనివాసరావు, బగ్గందొరవలస సచివాలయం సిబ్బంది కర్రి శ్రీనివాసరావు, పిట్టసౌజన్య, సునీల్, చక్రధర్, మీనా, సరస్వతి, రత్నమాల, జ్యోతి, వివిధ సచివాలయంల సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వాలంటీర్లు, గ్రామస్తులు, పాల్గొన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో వివిధ స్టాళ్లు ఏర్పాటుచేసి సేవలు పట్ల ఎమ్మెల్యే జోగారావు, ఆర్డీఓ హేమలతలు సంతృప్తి వ్యక్తంచేశారు.

న్యూస్ క్లిక్ పే దాడులను ఖండిస్తూ జర్నలిస్టులు కలెక్టర్ ఎదుట ధర్నా

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: న్యూస్ క్లిక్ పత్రిక కార్యాలయంపై ఇడి దాడులు, సంస్థ వ్యవస్థాపకులు ప్రబీర్ పురకాయస్థ, హెచ్ఆర్ హెడ్ అమిత్ చక్రవర్తిలను అరెస్టుకు వ్యతిరేకంగా వివిధ జర్నలిస్టులు విజయనగరం జర్నలిస్ట్ లు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు. ముందుగా కలెక్టరేట్ గాంధీ విగ్రహం నుంచి ఇన్ గేట్ నుంచి ప్రధాన రహదారి గుండా ఔట్ గేటు వరకు జర్నలిస్టులు ప్రదర్శన నిర్వ హించారు. ధర్నాను ఉద్దేశించి జర్నలిస్ట్ సంఘాల నాయకులు పి.రమేష్ నాయుడు, ఎంఎంఎల్ నాయుడు, గమిడి కోటీశ్వరరావు, సూరిబాబు,అవానాపు సత్యన్నారా యణలు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛపై దాడిని ఈ సందర్భంగా వారు ఖండించారు. బిజెపి ప్రభుత్వం, దాని విధానాలను విమర్శించే జర్నలిస్టులను, ఇతర ప్రగతిశీల ప్రగతిశీల మీడియా సంస్థలను ఇడి వేటాడుతోందని విమర్శిం చారు. క్రూరమైన ఉపా చట్టాన్ని ఉపయోగించి ఢిల్లీ పోలీసులు జర్నలిస్టుల ఇళ్లపై దాడి చేయడాన్ని వ్యతిరేకించారు. జర్నలిస్టులకు సంఘీభావం తెలిపారు. అలాగే న్యూస్ క్లిక్ కార్యాలయానికి సీలు వేయడాన్ని కూడా తీవ్రంగా ఖండించారు. జర్నలిస్టుల పై కార్యాలయాల పై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యం పై దాడి చేయడమే నన్నారు. దాడి చేయడం అన్యాయమని దీన్ని ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. మీడియా సంస్థలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు.వెంటనే ఇటువంటివి మానుకోవాలని హితవు పలికారు. ధర్నాలో వెంకట్, ప్రయాగల రాజు, జయరాజ్, పరశురామ్, కలింగసీమ రవి, జర్నలిస్టు లు పాల్గొన్నారు..

జెఎఎస్ ను సద్వినియోగం చేసుకోవాలి: పిఓ విష్ణుచరణ్

విశాలాంధ్ర-పార్వతీపురం : జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని పార్వతీపురం ఐటిడిఏ పీఓ సి.విష్ణుచరణ్ అన్నారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రాజెక్టు అధికారి తనిఖీ చేశారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. ప్రభుత్వం మంచి సంకల్పంతో ప్రారంభించిందని ఆయన చెప్పారు. వైద్య సేవలు అందిన తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

విద్యార్థినులకు క్రీడా దుస్తులు అందజేత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం ప్రభుత్వ బాలికల హైస్కూలులో చదువుతున్న 25 మంది విద్యార్థినులకు క్రీడా దుస్తుల ను ఏపీ శాసనసభ ఉపసభాపతి, విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అందజేశారు. వీరు క్రీడల్లో రాణించేందుకు ప్రోత్సాహకంగా క్రీడా దుస్తులను వాలీబాల్ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ కనకల కృష్ణ సమకూర్చగా.. కోలగట్ల చేతుల మీదుగా గురువారం అందించారు. బాలికలు చదువుతోపాటు, ఆటల్లోనూ రాణించాలని.. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కనకల కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్య అంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మన ప్రసన్నకుమార్ అన్నారు.గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆవరణలో జిల్లా మెడికల్ అండ్ హెల్త్ అధికారి జగన్నాథరావు, పురపాలక సంఘం మునిసిపల్ కమిషనర్ జె.రామప్పల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమములో ప్రజలకు నిర్వహించే వైద్య పరీక్షల్లో వైద్య అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యతను ప్రభుత్వం స్వీకరించిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం తరహాలోనే ఇప్పుడు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయమని ఈ విషయం ప్రజలు తెలుసుకోవాలన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ద్వారా పట్టణాలు, గ్రామాలలో హెల్త్ క్యాంపు నిర్వహించి అందులో వారికి అవసరమైన పరీక్షలు చేయడం పాటు, మందులు,ఇచ్చే బాధ్యత కూడా ప్రభుత్వమే తీసుకొని ఆ గ్రామంలో ఏ సమస్యలున్నా యన్నది తెలుసుకుని ఫ్యామిలీ డాక్టర్ విలేజ్ క్లినిక్ ద్వారా వాటిని పరిష్కరించి ఆ తర్వాత ఆ గ్రామంలో ప్రతి ఇంట్లో ఎవరకి ఎలాంటి ట్రీట్ మెంట్ జరగాలి, ఎలాంటి మందులు కావాలో సూచిస్తారన్నారు. ఒకవైపు తనిఖీలు చేస్తూనే మందులు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రానిక్ పేషెంట్లు ఉన్న ఇళ్లను మరింత ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకుని ప్రతి మండలంలో నెలకు 4 గ్రామాల్లో ఈ క్యాంపులు నిర్వహించాలని దీనివల్ల ప్రతి 6 నెలలకొకసారి ఆ మండలంలో ఉన్న ప్రతి గ్రామంలోనూ హెల్త్క్యాంపు

నిర్వహించినట్లవుతుందన్నారు. సెప్టెంబరు 30 న కార్యక్రమం ప్రారంభమవు తుందని రూ.1 ఖర్చు కూడా లేకుండా ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక మునిసిపల్ చైర్పర్సన్ బోను గౌరీశ్వరి, కొండపల్లి బాల కృష్ణ మజ్జి పారన్నాయుడు, జిల్లా కేంద్ర వైద్య అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి జగన్ నాయకత్వం అవసరం

ఏపీ శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం శ్రమిస్తున్నట్లు ఏపీ శాసనసభ ఉపసభాపతి, విజయనగరం శాసనసభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. మరోసారి తమకు అవకాశమిస్తే.. ప్రజలు అడగ డానికి, తాము చేయడానికి పనులేవీ పెండిరగు లేని పరిస్థితి తెస్తామని చెప్పారు. గురువారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్లో వైఎస్ఆర్ సీపీ క్లస్టర్ స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి, జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలపై దిశానిర్దేశం చేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమా నికి వెళ్తున్న సందర్భంలో ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని కూడా పూర్తి చేశామన్నారు. జరుగుతున్న అభివృద్ధిని అందరూ చూస్తున్నారన్నారు. ఇచ్చిన హామీల్లో ఎక్కడైనా పనులు పూర్తి కాకపోతే చెప్పాలని, వెంటనే పూర్తి చేస్తామని తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు ప్రజల్లో గౌరవంపెంచేలా మన పాలన ఉందన్నారు. నగరాన్ని కార్పొరేషన్ స్థాయికి తగ్గట్లు గా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉండేదని, ఈ నాలుగేళ్లలో నీటి ఎద్దడి అనేదే లేకుండా చేశామన్నారు. ముందస్తుగా తీసుకున్న ప్రత్యామ్నాయ చర్యల వల్లే వేసవిలో సైతం ఎక్కడా ఇబ్బంది రాలేదన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను బలోపేతం చేస్తామన్న చంద్రబాబు.. ఆయన హయాంలో ఒక్క అర్బన్ సెంటర్నైనా తెచ్చారా? అని ప్రశ్నించారు. తన హయాంలోనే గతంలో విజయనగ రానికి ఆరు అర్బన్ సెంటర్లు వచ్చాయని, మరలా ఇప్పుడు జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మరో ఏడు కేంద్రాలు తెచ్చానని గుర్తు చేశారు. అధికారంలోకి రాగానే సుపరిపాలన, అవినీతిరహిత పాలన అంటూ చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం.. ఏ పనికైనా లంచమే వసూలు చేసిందన్నారు. జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకు తిన్నాయని విమర్శించారు. అందుకే 2019 ఎన్నికల్లో ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే అన్నింటినీ అమలు చేసిన ఘనత జగన్కే దక్కుతుం దన్నారు. చేయూత, రుణ మాఫీ, అమ్మఒడి, పెన్షన్లు, ఉచిత విద్య వంటి పథకాలు అన్ని వర్గాలకూ మేలు చేశాయని చెప్పారు. జిల్లాకు వైద్య కళాశాల వచ్చిందని.. ఒక్క నియోజకవర్గంలోనే 13 ఆర్బీకేలు, వెల్నెస్ సెంటర్లు

కట్టుకున్నామని గుర్తు చేశారు. అందుకే ఆంధ్రాకి జగనే ఎందుకు కావాలో మన గర్వంగా చెప్పగలమని అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశంలో ఎక్కడైనా జరుగుతుందా? ఇంటికే వచ్చి వైద్యపరీక్షలు చేయడం ఎప్పుడైనా ఉందా? అని ప్రశ్నించారు. నేడు రాష్ట్రంలో జగన్ను ఒంటరిగా ఎదుర్కోలేకే, అన్ని పార్టీలూ కలసి వస్తున్నాయని చెప్పారు. ఈ నెల 11 నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి జగన్ నాయకత్వమే ఎందుకు కావాలో ప్రజలకు చెప్పాలన్నారు. వారి అభిప్రాయాలనూ తీసుకోవాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణారాహిత్యాన్ని ఉపేక్షించబోనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ అధ్యక్షులు, జోనల్ ఇన్చార్జిలు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, అధ్యక్షులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పాల్గొన్నారు.

ఆంధ్రాకు మళ్లీ సీఎంగా జగనన్నే కావాలి

ఎమ్మెల్యే కడుబండి



విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ఎందుకు సీఎం కావాలనే అంశాన్ని వైఎస్సార్సీపీకి సంబంధించిన ప్రతి ఒక్కరూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లాల్సిన బాధ్యత శతశాతం ఉందని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపు నిచ్చారు. ఈ మేరకు ఎస్.కోట పట్టణ శివారు ముత్యాలమ్మ ఆలయ సమీపంలో వైఎస్సార్సీపీ మండల అధ్యక్షుడు మోపాడ కుమార్ అధ్యక్షతన జరిగిన 'ఆంధ్రాకు మళ్లీ జగనన్న ఎందుకు కావాలనే' అంశంపై ఎస్.కోట, ఎల్.కోట మండల జేసీఎస్ కన్వీనర్లు, గృహసారధులు, గ్రామ వాలంటీర్లతో విస్తృత స్థాయి సమా వేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడుబండి మాట్లాడుతూ అక్టోబర్ 11వ తేదీ నుండి 30 నుంచి 40 రోజుల పాటు గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ముఖ్య నాయకులు రాత్రి నిద్ర, వైఎస్సార్సీపీ జెండాలు ఎగురవేసే ప్రక్రియ, పలు ఇళ్లను సందర్శించి ప్రస్తుత ప్రభుత్వం చేసిన మేలును, గత టీడీపీ ప్రభుత్వ పాలనా వైఫల్యాలను వివరించి ప్రజల నుండి విలువైన సమాచారం తెలుసుకుని సంబంధించిన పత్రాలు నింపాల్సి ఉందన్నారు. జగనన్న మళ్లీ ఎందుకు కావాలనే అంశంపై సచివాలయాల పరిధిలో గృహ సారథులు, వాలంటీర్లు చేపట్టాల్సిన విధి విధానాలకు సంబంధించిన వీడియోను ప్రదర్శించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా తప్పకుండా శతశాతం నెరవేర్చారని ప్రజలకు ప్రతిఒక్కరూ తెలియజేయాలని సూచించారు. ఇంటి ముంగిటే వైద్యం..జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రజల ఇంటిముంగిటే వైద్యం అందిస్తున్న ఘనత జగనన్నదే అని గుర్తు చేశారు. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఇచ్చిన రైతు, డ్వాక్రా రుణమాఫీ హామీ నెరవేర్చలేదనే విషయంతో పాటు పలు కుంభకోణాలకు పాల్పడి ప్రజల సొమ్మును దుర్వినియోగం చేశారనే విషయాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు తైనాల విజయకుమార్ మాట్లాడుతూ సీఎం జగనన్న నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఏ విధంగా మేలు జరిగిందనే విషయాలు తెలపాలన్నారు. వైసీపీ శ్రేణులంతా ఒక్కటై జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేవరకూ పోరాటం చేయాలని విజ్ఞప్తి చేశారు. మాజీ ఎమ్మెల్యే శోభ హైమావతి, డీసీసీబీ చైర్మన్ వేచలపు చినరామునాయుడులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని దృష్టిలో పెట్టుకుని పని చేయా లని, వైఎస్సార్సీపీ నాలుగున్నర ఏళ్ల పాలనలో అమ్మఒడి, ఆసరా, చేయూత, డ్వాక్రా మహిళలకు వడ్డీ మాఫీ, నాడు-నేడుతో పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధి, ఇంగ్లీషు మీడియం చదువులు, విదేశీ విద్యకై రుణాలు వంటి మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర డైరెక్టర్లు వాకాడ రాంబాబు, స్వాతిరత్నం, బొడ్డు రాంబాబు, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాస్, జెడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ శ్యామల, ఎస్.కోట వైస్ ఎంపీపీ పినిశెట్టి వెంకటరమణ, వైఎస్సార్సీపీ ఎస్.కోట, ఎల్.కోట మండల అధ్యక్షులు మోపాడ కుమార్, గుమ్మడి సత్యనారాయణ, మండలాల గృహసారథుల కన్వీనర్లు వాకాడ సతీష్, ఎడ్ల కిషోర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన అంటే ఇదేనా?

వాలంటీర్ నియామకంలో చేతివాటం

ఆక్షేపిస్తున్న వావిలపాడు గ్రామస్తులు

విశాలాంధ్ర-వేపాడ : రాష్ట్రంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎటువంటి అవినీతికి తావు లేకుండా అవినీతి రహిత పాలన అందిస్తామని చెప్పుకు తిరిగే అధికార పార్టీ నాయకులు మాటలకు చేతలకు పొంతన లేకుండా పోతుంది. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గ్రామ సచివాలయ వ్యవస్థతోపాటు వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుచేసి తద్వారా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేసేందుకు ఏర్పాటుచేసిన వాలంటీర్ వ్యవస్థ రిజర్వేషన్ ప్రకారం గ్రామంలో ఉన్న కులాల ప్రాతిపదికన వాలంటీర్లను నాటి గ్రామ ప్రజాప్రతినిధులు వాలంటీర్లను నియమించగా, వాలంటీర్లుగా విధుల నుండి తప్పుకొన్న వాలంటీర్ల స్థానంలో అదే కుల ప్రాతిపదికన వాలంటీర్లను నియమించాల్సిన బాధ్యత అటు అధికారులతో పాటు అధికార పార్టీ నాయకులు కూడా ఇప్పటివరకు కొనసాగిస్తున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీ సిద్ధాంతాలను పక్కతోవ పట్టించే యోచనలో ఉన్నట్లు నాయకుల తీరుకు నిదర్శనం అవుతుంది. మండలంలోని వావిలపాడు గ్రామ సచివాలయ పరిధిలో గ్రామ వాలంటీర్ 10వ వార్డులో బీసీ(బి) నాయిబ్రాహ్మణ (మంగళి) కులానికి చెందిన మగ వాలంటీరు ఖాళీ అవడంతో ఇటీవల ఎంపీడీఓ పట్నాయక్ వాలంటీర్ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేశారు. బిసి జనరల్ గా నోటిఫికేషన్ ఇవ్వడంతో ఖాళీ అయిన బీసీ(బి) వాలంటీర్ స్థానంలో ఐదుకు పైగా దరఖాస్తులు రాగా అందులో బీసీ(బి) నాయి బ్రాహ్మణ కులానికి చెందిన మగ వాలంటీరు దరఖాస్తు చేసుకున్నప్పటికీ, ఆ స్థానంలో బీసీ(డీ) కొప్పల వేలమ కులానికి చెందిన వాలంటీరును నియమించినట్లు తెలుస్తుంది. కాగా అదే గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నేత మాజీ సర్పంచ్ గండి వెంకటరావు, మరికొందరు పార్టీ నాయకులు అదే బిసి(బి) కులానికి చెందిన వ్యక్తికి వాలంటీర్ ఇవ్వాలని జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీనివాసరావుకి, స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు దృష్టికి తీసి వెళ్లినట్లు, అయితే స్థానిక ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్రామ సర్పంచ్ రెండు నెలల క్రితమే వాలంటీర్ గురించి తనకు చెప్పినట్లు సర్పంచి చెప్పిన బీసీ(డి) కొప్పల వెలమకు చెందిన వ్యక్తికి వాలంటరీ ఇవ్వాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించడంతో వాలంటీర్ను బీసీ(డీ)కి ఇచ్చినట్లు తెలుస్తోంది.ఈ వాలంటీర్ నియామకం విషయంపై గ్రామంలో ఇతర కులస్తులకు చెందిన వాలంటీరును సర్పంచ్ దాయాదులకు వేసుకోవడంతో గ్రామస్తులు పలువురు ఆక్షేపిస్తున్నారు. అలాగే ఇదేనా గ్రామ నాయకులు తీరు అవినీతి రహిత పాలన అంటే ఇలా ఇతర కులస్తులకు చెందిన వాలంటీరును నియమించుకోవడమేనా అంటూ దుమ్మెత్తి పోస్తున్నారు. అలాగే వారి స్వార్ధ రాజకీయాల కోసం ఇతర కులస్తులను పక్కన పెడితే వచ్చే ఎన్నిక లలో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, ఇప్పటికైనా అధికారులు ప్రజా ప్రతినిధులు గుర్తుతెరిగి వాలంటీర్ విషయంలో సమన్యాయం పాటించాలని గ్రామానికి చెందిన నాయి బ్రాహ్మణ కులస్తులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ పట్నాయక్ వివరణ కోరగా: వాలంటీరు బిసి జనరల్ గా ఇవ్వడంతో బీసీలు ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని అందులో పార్టీ నాయకులు ఆమోదంతో ఇంటర్వ్యూలు నిర్వహించి వాలంటీరును నియమించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా ధర్మయుద్ధంలో వారి ఆటలు సాగవు...

మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

శీర్షాసనం వేసి నిరసన తెలిపిన మాజీ ఎంపీపీ వెంకన్న

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జగన్మోహన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా ధర్మయుద్ధంలో నీ ఆటలు ఇక సాగవని మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి హెచ్చరిం చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుని నిరసిస్తూ శృంగవరపుకోటలోని పుణ్యగిరి రోడ్డులో ఉన్న అన్న క్యాంటీన్ వద్ద నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి కళ్ళకు గంతలు కట్టుకొని, ఎస్.కోట మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న శీర్షాసనం వేయగా నాయకులు మోకాళ్లపై కూర్చుని గురువారం 23వ రోజు నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ చంద్రబాబును అక్రమ కేసులో అన్యాయంగా ఇరికించి జైల్లో పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని ఇదీ, అదీ అని అనకుండా అన్ని ప్రభుత్వ ప్రభుత్వేతర వ్యవస్థలను సైతం జగన్మోహన్ రెడ్డి దుర్వినియోగం చేసున్నాడని, మరి కొందరు అధికారులు జగన్ రెడ్డికి తొత్తులుగా మారి పనిచేయడాన్ని ఆమె తప్పుబట్టారు. ఎవరెన్ని కుట్రలు చేసినప్పటికీ ఇక వారి ఆటలు సాగవని హెచ్చరించారు. మరోవైపు తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగించి అధికారంలోకి రావడానికి వాలెంటరీ వ్యవస్థ ద్వారా జగన్మోహన్ రెడ్డి అండ్ కో కుయుక్తులు పన్నుతున్నారని, దీనిని పరిగణనలోనికి తీసుకొని టీడీపీ నాయకులు, కార్యకర్తలు అందరూ మరొక్కసారి క్లస్టర్, యూనిట్, బూత్ వారీగా ఉన్న ఓట్లను పరిశీలించవలసిందిగా కోరారు. ఈ నిరసన దీక్షలో ఆమెతో పాటుగా రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, జడ్పీటీసీ అభ్యర్థి భీశెట్టి అరుణ, తెలుగు మహిళ ఎర్ర భారతి, మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న, ఎస్.కోట పట్టణ పార్టీ అధ్యక్షులు కోనదం మల్లేశ్వరరావు, యూనిట్ ఇంఛార్జ్ ఆదారి సూరి అప్పారావు, ఎన్.కోట మండల ఐటీడీపీ అధ్యక్షులు గనివాడ బంగారు నాయుడు, బూత్ కన్వీనర్లు అల్లూరి సత్యనారాయణ రాజు, దోకుల శ్రీనివాసరావు, వసంత వెంకటరమణ, కొల్లు వీర్రాజు కూర్చున్నారు. నిరసన దీక్షలో ఉన్నవారంతా వైకాపా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా సైకో పోవాలి... సైకిల్ రావాలి... అంటూ నినాదాలు చేశారు. కాగా ఈ సామూహిక రిలే నిరాహార దీక్షలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పల రాంప్రసాద్, ఐదు మండలాల నాయకులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో టీడీపి నిరసన

టీడిపి ఇంచార్జి బోనెల విజయ్చంద్ర

సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామంలో బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం నిరసనకార్యక్రమంను గురువారం పార్వతీపురం నియోజకవర్గ ఇన్చార్జి బోనెల విజయ్చంద్ర, మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయ్ చంద్ర, బొబ్బిలి చిరంజీవులు,టీడీపి నాయకులు మోకాళ్లపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు.మచ్చలేని టీడీపి అధినేత చంద్రబాబునాయుడుకు బెయిల్ మంజూరు చేయాలని, తక్షణమే విడుదలచేయాలని, ఆయనపై పెట్టిన అక్రమ కేసులు రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ నిరశన వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల్లి తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి రౌతు వేణు, పోల సత్యన్నారాయణ, గొట్టాపు వెంకటనాయుడు, సాల హరి, డి.భానుప్రసాద్, బుడితి శ్రీనివాసరావు, టీడీపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

దెంకాడ: నెల్లిమర్ల నియోజకవర్గం దెంకాడ మండలం దెంకాడ గ్రామంలో దెంకాడ, గుణుపూరు పంచాయితీలమాజీ ఎంపీపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు 8వ రోజు చేపట్టిన బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం రిలే నిరాహార దీక్ష మరియు చంద్రబాబు నాయుడు గారిని తక్షణమే విడుదల చెయ్యాలని సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లిమర్ల నియోజకవర్గం తెదేపా సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు , మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ , దెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణీరాజు రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి పతివాడ శివరామ విద్య సాగర్ నాయుడు దెంకాడ మండలం తెలుగుదేశం పార్టీ సెక్రటరీ కొయనేని రమణ మాజీ ఎంపీటీసీ చలుమూరి మహేశ్ దెంకాడ ఎంపీటీసీ కొరాడ కుమారి దెంకాడ గ్రామ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు పైడినాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకొని నిరసన

విశాలాంధ్ర-గజపతినగరం: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గురువారం గజపతినగరంలో టిడిపి రాష్ట్ర కార్యానిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలియజేశారు ఈ కార్యక్ర మంలో పలువురు టిడిపి నేతలు చప్ప చంద్ర శేఖర్ లంక చిన్నంనాయుడు అరుణ మజ్జి గోవింద కరుమజ్జి కృష్ణ మిత్తి రెడ్డి ఈశ్వరరావు పిన్నింటి లక్ష్మీనాయుడు ఈశ్వరరావు మోహన్ పాల్గొన్నారు.

మెరకముడిదాం: మెరకముడిదాం మండల కేంద్రంలో బాబుతో నేను అనే కార్యక్రమంలో లక్ష్మీవారం నాడు మండల కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని అన్యాయంగా అక్రమంగా అరెస్టు చేశారని, కేవలం జగన్మోహన్ రెడ్డి తన కక్ష తీర్చుకోవడానికి మాత్రమే అరెస్టు చేసి జైల్లో పెట్టారని ప్రతి ఇంటికి వెళ్లి,ఇంటింట ప్రచారం చేయడం జరిగింది. ఇన్నాళ్లు మాకు అండగా ఉన్న చంద్రబాబు నాయుడు గారికి ఇప్పుడు మేమంతా అండగా ఉంటామని ప్రజలు చెప్పడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు పార్టీ సన్యాసినాయుడు, మండల రమణ మోహన్రావు, పిన్నింటి సన్యాసినాయుడు, శ్రీధర్, చోడవరపు బంగారు నాయుడు, చల్ల శ్రీరామ్ సత్యనారాయణ సత్య రావు, కనకరాజు, ఆనందు, రామరాజు, పైడన్న, సింహాచలం, భాస్కర్ రాజు శివ డాక్టర్, సాయి, రామకృష్ణ రాజు, రాజు శ్రీను, తదితర గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, కడుబండి, ఇందుకూరిలు

విశాలాంధ్ర-వేపాడ: ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రూపొందించిన సచివాలయం, వెల్నెస్, రైతు భరోసా కేంద్రాల ఏర్పాటుతో ప్రభుత్వ సేవలు ప్రజల ముంగిటకే చేరాయని ఎస్కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజులు అన్నారు. మండలంలోని పాటూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, వెల్నెస్ కేంద్రాల భవనాలను ఎమ్మెల్యే కడుబండి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తదితరులు గురువారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నేత, సచివాలయం కన్వీనర్ ద్వారపూడి గంగునాయుడు సారథ్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు రెండు భవనాల్లోని అన్ని బ్లాకులను విశాఖ మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గం పరిశీలకులు తైనాల విజయకుమార్, ఏఎంసి చైర్పర్సన్ మూకల కస్తూరి, గ్రామ సర్పంచ్ కొట్యాడ వెంకటలక్ష్మి, రమణమూర్తి దంపతులు, ఎంపీటీసీ ద్వారపూడి మంగమ్మ, ద్వారపూడి రమణమ్మ గంగునాయుడుదంపతులచే ప్రారంభింపజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ పని చేసినా అందులో అర్థం పరమార్థం ఉంటుందన్నారు.



ఎంతో దూరఆలోచనతో సీఎం జగన్ చేపడుతున్న పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రారంభోత్సవానికి సహకరించిన వైసీపీ నేత గంగునాయుడును ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు అభినందించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ జోనల్ ఇంచార్జి మెరపల సత్యనారాయణ,ఎంపీపీ, జడ్పీటీసీలు దొగ్గ సత్యవంతుడు, ఎస్ అప్పారావు, సచివాలయం పరిధిలోని సర్పంచులు కొట్యాడ వెంకటలక్ష్మి, దివదారి లక్ష్మి, నాగిరెడ్డి కనకరాజు వైసీపీ నాయకులు జనపరెడ్డి హరిబాబు, మురిపిండి గంగరాజు, ఆకుల సత్యనారాయణ, గోకేడ సత్యంనాయుడు, టీ.వీ రమణ,బుద్ద అప్పలనాయుడు,అడపా ఈశ్వరరావు, కేదారి దొరబాబు,ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, పంచాయతీ కార్యదర్శి సంధ్యశ్రీ, సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంభానికి ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యం :.ఎమ్మెల్యే జోగారావు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన అందిస్తున్నారని ఎమ్మెల్యే అలజంగి.జోగారావు అన్నారు. గురువారం నియోజకవర్గంలోని పార్వతిపురం మున్సిపాలిటీలో జూనియర్ కళాశాల ప్రాంగణంలోనూ, మండలంలోని కోరి సచివాలయం పరిధిలోను,సీతానగరం మండలం, బగ్గొందొరవలస,బలిజిపేట మండలం, సుభద్ర సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైద్యులు ప్రజలకు అందించిన వైద్య సేవలు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఏ ఒక్కరూ కూడా వైద్యం కోసం అప్పులు పాలు కాకుండా, అందరికీ అందుబాటులో ప్రభుత్వ వైద్యం అనే సరికొత్త ఆలోచనతో ఇప్పటికీ కుటుంబ డాక్టర్ విధానం అమలు చేయడం జరిగినదని అలానే నేడు ఈ కార్యక్రమం ద్వారా గ్రామాలలో గల అన్ని కుటుంబాలకు పూర్తి స్థాయిలో వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని అని ఈ కార్యక్రమం ద్వారా 7 రకాల వైద్య పరీక్షలు చేయడంతో పాటుగా 172 రకాల మందులను కూడా రోగులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ బోను గౌరీశ్వరి, మున్సిపల్ కమిషనర్ అప్పలనాయుడు,వైస్ చైర్మన్లు కొండపల్లి రుక్మిణి, యిండుపూరు గున్నేశ్వరరావు, మండలాల జెడ్పీటీసీలు బలగ రేవతమ్మా, మామిడి బాబ్జీ, అలజంగి రవికుమార్, ఎంపీపీలు మజ్జి శోభారాణి, బలగ రవనమ్మ, గుడివాడ నాగమణి, పట్టణ మరియు మండలాల పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, బొమ్మి రమేష్, బొంగు చిట్టి రాజు, పాలవలస మురళీకృష్ణ, సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వైసీపీ సీనియర్ నాయకులు, అధికారులు మున్సిపల్ కమిషనర్, మండలాల ఎంపిడిఓ లు, ఏంఆర్వో లు, జిల్లా వైద్య శాఖ అధికారులు డి ఏం హెచ్ ఓ, వైద్యులు, వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న

ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. గణపతి నవరాత్రులు సందర్భంగా ఎస్.కోట పెద్దవీధిలో గురువారం జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి మోపాడ గౌరీశ్వరి, వార్డు మెంబర్ శేషగిరిరావు, మాజీ సర్పంచులు బుజ్జి, ఆలుగుబిల్లి వెంకటరావు, నాయకులు మోపాడ నాయుడు, సతీష్, మోపాడ శ్రీను, ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు, యువత పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదలకు వరం..

ఎంపీపీ సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ సుధారాజు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేద, బడుగు, బలహీన వర్గాలకు ఒక వరమని ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సుదారాజు అన్నారు. ఎస్.కోట మండలం, ధర్మవరం గ్రామ సచివాలయం పరిధిలోని, ధర్మవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎంపీపీ, వైస్ ఎంపీపీలు హాజరయ్యారు. ఈ సందర్భముగా వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల తీరును పరిశీలించారు. వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన పలు విభాగాలను, మందుల నిల్వలను పరిశీలించారు. శిబిరానికి వచ్చే వారికి అవసరమైన ఆరోగ్య చికిత్సలతో పాటు మనోధైర్యాన్ని నింపాలన్నారు. అక్కడ ఉన్న వృద్ధులతో వైద్య సేవలు అందుతున్న తీరును ఆరా తీసారు. అనంతరం వైద్యులకు, వైద్య సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట సర్పంచ్ జి.సంతోషికుమారి, స్థానిక సర్పంచ్ గాలి సన్యాసయ్య, మాజీ సర్పంచ్ వశి వెంకటరావు, నాయకులు జోగారావు మాస్టారు, చప్ప శ్రీను, పెంట దేముడుబాబు, తహశీల్దార్ శ్రీనివాసరావు, పంచాయితీ విస్తరణాధికారి లక్ష్మి, వైద్యాధికారులు, పలువురు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణ మంజూరు వేగవంతం చేయాలి

నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీరాములనాయుడు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణ మంజూరులను వేగవంతం చేయాలని బ్యాంక్ అధికారులకు నగరపాలక సంస్థ కమిషనర్ ఆర్ శ్రీరాములనాయుడు సూచించారు. ఈ మేరకు సారిపల్లిలోని టిట్కో గృహ సముదాయాన్ని వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. అక్కడ నెలకొన్న సమస్యలపై లబ్ధిదారులు అధికారుల దృష్టికి తెచ్చారు. సాధ్యమైన త్వరలో సౌకర్యాలను మెరుగుపరుస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆర్ శ్రీ రాములనాయుడు మాట్లాడుతూ టిడ్కో గృహ లబ్ధిదారులకు రుణాలు త్వరితగతిన మంజూరైనట్లయితే మరింతమంది గృహాలను వినియోగించుకునే అవకాశం ఉంటుంద న్నారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఆ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ సుధాకర్ రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్, టిడ్కో ఈఈ జ్యోతి,సియంయం సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష అందరికీ ఆరోగ్య రక్ష

విశాలాంధ్ర-గజపతినగరం : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గజపతినగరం సచివాలయం వన్ లో గురువారం జరిగింది ఈ కార్యక్రమాన్ని జడ్పిటిసి గార తౌడు ఎంపీపీ బెల్లాన జ్ఞాన దీపిక లు ప్రారంభించారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యమే ముఖ్యంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని అనారోగ్యమునకు గురైన రోగులు వేరే ప్రాంతాలకు వెళ్లి మందులు పొందే కంటే ప్రజల ముంగిట వైద్య సేవలను అందించడం జరుగుతుందని ఈ వైద్య సేవలు ఎంతగానో ఉపయోగపడుతూ ఉన్నాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు బెల్లాన త్రినాధరావు కరణం ఆదినారాయణ సర్పంచ్ నరవ కొండమ్మ ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు తాసిల్దార్ అరుణ కుమారి ఐసిడిఎస్ పిఒ నాగమణి ఈవో మంత్రి రమణ పాల్గొన్నారు.

యాదవ కుల నాయకుల నిరసన

విశాలాంధ్ర-గజపతినగరం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ను అక్రమ అరెస్ట్ చేసినందుకు నిరసనగా డాక్టర్ కే ఏ నాయుడు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన నిరాహార దీక్ష శిబిరంలో గురువారం యాదవ కుల నాయకులు నిరసన వ్యక్తం చేశారు అనంతరం వారు పలు నినాదాలు చేశారు సైకో పోవాలి సైకిల్ రావాలి నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు అట్టాడ లక్ష్మీ నాయుడు లంక బంగారు నాయుడు కొండపల్లి భాస్కర్ నాయుడు వివి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుణ్యగిరి, దారగంగమ్మ ఆలయాల అభివృద్ధిపై చర్చ..

విశాలాంధ్ర-శృంగవరపుకోట : దసరా నవరాత్రులు సందర్భంగా పుణ్యగిరిలోని శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి, శ్రీదారగంగమ్మ అమ్మవారి ఆలయాల్లో చేయబోయే ప్రత్యేక పూజలు, చేయబోయే పలు అభివృద్ధి అంశాలపై పుణ్యగిరి పాలకమండలి చైర్మన్ పొలమరశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు సమావేశమయ్యారు. ఇందులో భాగంగా విజయదశమి సందర్భంగా భక్తులు అయ్యప్ప, శివ, భవాని మాలలు వేస్తారని, వీరికి చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. దారగంగమ్మ లోయకు ఎదురుగా భక్తులు పుణ్యగిరి కొండపైకి వెళ్లి రావడానికి కొత్త రోడ్డు నిర్మాణం గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఈవో నాగేంద్ర ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు పంపించేందుకు తీర్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో నాగేంద్ర, ప్రధాన అర్చకులు రాజగోపాలచార్యులు, శ్రీఉమా కోటిలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు లట్టాల మణిశర్మ, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు గార్లపాటి సత్యసాయి, కదారి జయశంకర్, ఎలమంచిలి ఈశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కాకుంటే కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్ అమరుస్తాం...

వంగర ఏఈ వినయ్‌కుమార్

విశాలాంధ్ర-వంగర : స్థానిక సబ్ స్టేషన్ 11 కేవి నుంచి విద్యుత్ సప్లై చేస్తున్నప్పటికీ,ఆఫ్ కరెంట్ సప్లై వస్తున్నట్లు ప్రజలు తెలియజేస్తున్నారు. వస్తున్న సప్లై కూడా ఎప్పుడు వస్తుందో, రాదో తెలియని పరిస్థితి ఉందన్న ఆందోళన మధ్య ప్రజలు కొట్టుమిట్టాడు తున్నారు. కొత్త ట్రాన్స్ ఫార్మర్ ను వేస్తే తప్ప విద్యుత్ సరఫరా గ్రామాలకు, ఇళ్ళల్లో మంచి నీటి మోటార్లు కు,వ్యవసాయ మోటార్లు కు,గ్రామాలకు పూర్తి స్థాయిలో విద్యుత్ సప్లై ఉంటుందే తప్ప, లేనిచో ఇళ్ళల్లో ప్రజలు, మంచినీరు, వ్యవ సాయ బోర్లు అన్నింటికీ ఇబ్బందులు తప్పవు, ప్రస్తుతం కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వచ్చి,ట్రాన్స్ ఫార్మర్ ను అమర్చినంత వరకూ ప్రజలకు కష్టాలు తప్పవని తెలిసింది. పాత పాడైన ట్రాన్స్ ఫార్మర్ కు విద్యుత్ సిబ్బంది ఏడి ఈ, ఏఈ వినయ్ కుమార్ సారథ్యంలో ఎన్ని రకాలుగా మరమ్మతులు చేస్తున్నారు.అయినప్పటికీ ప్రయోజనం కనిపించినట్లు లేనట్లు తెలిసింది. గురువారం ఉదయానికి కొత్త ట్రాన్స్ ఫార్మర్ రానున్నట్లు సంబంధిత సిబ్బంది సమాచారం. కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఉదయం అమర్చటం మొదలు పెడితే సాయంకాలం వరకూ ఇదేపరిస్థితి ఉంటున్నట్లుతెలిసింది. అనంతరం పూర్తిస్థాయిలో కరెంట్ సరఫరా వస్తుందని తెలిసింది. విద్యుత్ సరఫాపై వంగర ఏ ఈ వినయ్ కుమార్ తో సంప్రదించగా ప్రస్తుతం కింజంగి నుండి సప్లై ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం పాడైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కు మరమ్మతు లు చేస్తున్నామని అయితే పూర్తిస్థాయిలో కరెంట్ సరఫరా చేస్తామని, లేనిఎడల నేటి గురువారం కొత్త పవర్ ట్రాన్స్ ఫార్మర్ ను అమర్చి సాయంకాలం కు విద్యుత్ సప్లై పూర్తి స్థాయిలో అందిస్తామన్నారు.

వెంకంపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష లో మన్యం డిప్యూటీ సీఎం రాజన్నదొర

విశాలాంధ్ర-మక్కువ : మక్కువ మండలం ఏ వెంకంపేట గ్రామంలో అందరూ ఆరోగ్యంగా ఉండండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోండి అని తెలిపిన మణ్యం పులి డిప్యూటీ సీఎం రాజన్నదొర గార ఈరోజు మక్కువ మండలం ఎ.వెంకం పేట గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో హాజరైన మణ్యం పులి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖా మంత్రి పీడిక రాజన్నదొర గారు.ఈ సందర్భంగా అక్కడ వైద్య సిబ్బంది ఏర్పాటు చేసిన స్టాల్స్ లో పరిశీలించి రోగులకు వైద్య సిబ్బంది చికిత్స చేసే పని తీరును డిప్యూటీ సీఎం రాజన్నదొర అడిగి తెలుసుకున్నారు.అందరూ ఆనందంగా,ఆరోగ్యంగా ఉండండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను సద్వినియోగం చేసుకోండి అని తెలిపారు. కార్యక్రమంలో మక్కువ తాసిల్దార్ సూర్యనారాయణ మక్కువ ఎంపీడీవో దేవకుమార్ జడ్పిటిసి మామిడి శ్రీనివాసరావు మక్కువ మండలం వైయస్సార్సీపి అధ్యక్షులు మామిడి రంగు నాయుడు ప్రజాప్రతినిధులు,వైసీపీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు,వైద్య సిబ్బంది, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మినరసింహస్వామి ముడుపుల పూజలకు పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరంలోగల శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్ద ఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చి భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు.శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున మూడు గంటల నుంచి రాత్రి 9గంటలవరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు,రామానుజాచార్యులు ఆధ్వర్యంలో పూజలను నిర్వహించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలోజరుగుతున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందనతో పెద్ద ఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. తొమ్మిది వారాలపాటు ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు ముడుపులు పూజలు పూర్తయ్యాక వారి ఇలవేల్పు ఆలయాలు ఉండే లచ్చ య్యపేట, తోటపల్లి, సింహాచలం, అన్నవరం, చినతిరుపతి, తిరుపతి తదితర దేవాలయాలకువెళ్లి హుండీలో వారి ముడుపులు వేసి మొక్కులు తీర్చుకుంటున్నారు.ప్రతీ గురువారం జరిగే పూజలకు ఎక్కువమంది యువతీ యువకులు, విద్యార్థులు, వయోజనులు, మహిళలు, పెద్దఎత్తున తరలి వస్తున్నారు.పార్వతీపురం,విజయనగరం, విశాఖజిల్లానుండి వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉపవాసంతో స్వామివారికి పూజలు చేస్తున్నారని, వారితో పాటు ఒడిశా నుంచి కూడా భక్తులు వస్తున్నారని అర్చకులు శ్రీనివాసాచార్యులు తెలిపారు.

ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు టీడీపీ నేతల సాదర స్వాగతం

సురక్ష ఏర్పాట్లపై ప్రజాప్రతినిధుల సంతృప్తి

పాటూరులో విజయవంతంగా జగనన్న సురక్ష

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని పాటూరు గ్రామంలో జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి విచ్చేసిన ఎస్ కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, స్థానిక ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు లను తెలుగుదేశం పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు కొట్యాడ వెంకటలక్ష్మి, ద్వారపూడి మంగమ్మ, పార్టీ నేత కొట్యాడ రమణమూర్తి తదితరులు సాదరంగా ఆహ్వానం పలికి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు సురక్ష వైద్యశిబిరాన్ని పరిశీలించారు. గ్రామంలో జరిగిన సర్వే పైన, వైద్య శిభిరంలో ఓపి పైన ఆరాతీశారు. అలాగే వైద్యుల సేవలు, మందుల లభ్యత గురించి అడిగితెలుసు కున్నారు. ఐసీడి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు.వైద్య సిబ్బంది అందిస్తున్న సేవలను ప్రసంశించారు. కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్, సీనియర్ వైసీపీ నాయకుడు ద్వారపూడి గంగునాయుడు,ఎంపీపీ దొగ్గ సత్యవం తుడు, జడ్పీటీసీ సభ్యులు ఎస్ అప్పారావు, ఏఎంసి ఛైర్పర్సన్ మూకల కస్తూరి, సచివాలయం పరిధిలోని ముకుందపురం సర్పంచ్ నాగిరెడ్డి కనకరాజు, ఓబలయ్యపాలెం సర్పంచ్ దివదారి లక్ష్మి, ఎంపీడీఓ పట్నాయక్, తహసీల్దార్ ప్రసన్నకుమార్, పంచాయతీ కార్యదర్శి సంధ్యశ్రీ, వీ ఆర్వో రాజు, పలు గ్రామాలకు చెందిన సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

విశ్వసముద్ర సంస్థ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: దేశంలో పోర్టులు, ప్రాజెక్టుల నిర్మాణంలో పేరుగాంచిన 'విశ్వ సముద్ర' సంస్థ సిబ్బందికి సెంచూరియన్ విశ్వ విద్యాలయంలో గురువారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ యువత పోటీతత్వం ఎదుర్కొనేలా నైపుణ్యాలను పెంచుకోవాలన్నారు. ఇప్పటి వరకూ సెంచూరియన్ ద్వారా 5 లక్షల మంది డ్రాపౌట్లకు నైపుణ్యంలో శిక్షణనిచ్చి ఉపాధి కల్పించామన్నారు. విశ్వ సముద్ర సంస్థ ప్రధాన సలహాదారు టి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పైలట్ ప్రాజెక్ట్ కింద ఇక్కడ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి మాట్లాడుతూ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎ. కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ యువతకు ప్రభుత్వం అవసరమైన చేయూత నిస్తుందని క్రమ శిక్షణతో కోర్సు పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రాజెక్ట్ హెడ్ పుల్లారావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో స్కిల్స్ డీన్ ప్రొఫెసర్ మురళి, డీన్ డాక్టర్ సన్నీ డియోల్, డాక్టర్ సతీష్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు, డి పి ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

పారాది వద్ద వేగావతి నది పై ఉన్న వంతెన నిర్మాణ పనులు చేపట్టాలి

టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన డిమాండ్

విశాలాంధ్ర - బొబ్బిలి: మండలం పారాది గ్రామం వద్ద వేగావతి నదిపై వంతెన నిర్మించి దాదాపు 90 సంవత్సరాల క్రితం నిర్మించిన వంతెన పై ఆంధ్రప్రదేశ్ నుండి ఒడిస్సా రాష్ట్రం వరకు రెండు రాష్ట్రాల ప్రజలు నిరంతరాయంగా నిత్యం రవాణా రాకపోకలు జరుగుతూనే ఉంటాయని గత 15 సంవత్సరాలుగా ఈ వంతెనపై అక్కడక్కడా బీటలు వారితే రెండు పర్యాయములు రోడ్డు బాగు చేయడం మాత్రమే చేసారని శాశ్వత ప్రాతిపదికన నూతన వంతెన నిర్మాణ పనులు చేపట్టాలేదని దీంతో వంతెన కుంగి రవాణా కు అంతరాయం ఏర్పడందని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన ఆరోపించారు. గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బేబీనాయన పారాది వంతెన ను కార్య కర్తలు లతో సందర్శించి వంతెన ను పరిశీలన చేశారు.6 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీ హయాంలో కొత్త వంతెన నిర్మాణానికి 11 కోట్లతో అప్పటి కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు , మాజీ మంత్రి సుజయ కృష్ణ రంగారవు లు అప్పటిలో ఎమ్మెల్యే గా ఉండే సమయంలో శంకుస్థాపన చేశారని, తదుపరి ఈ వైసిపి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరుతో కాలాన్ని గడిపేస్తూ ఈయొక్క వంతెన పనులు నిలిపివేసారని.మరలా ఈ మధ్య సంవత్సరంన్నర క్రితం 40 లక్షల రూపాయలతో తూ..తు.. మంత్రంగా మరమ్మతులు చేసి ఈరోజు ఈ వంతెన కుంగిపోయే దుస్తుతికి తీసుకువచ్చారని ఆరోపించారు.పురాతనమైనటువంటి ఈ బ్రిడ్జి ఏ క్షణంలోనైనా కూలిపోయే పరిస్థితికి వచ్చిందని సంబంధిత రహదారి భవనాలు శాఖ అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఈ వంతెనను తాత్కాలిక మరమ్మత్తులతో సరిపెట్టకుండా పూర్తిగా పునర్నిర్మాణ పనుల చేపట్టాలని డిమాండ్ చేశారు.

పేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

విశాలాంధ్ర-నెల్లిమర్ల: పేదల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని ఎమ్మెల్యే అప్పలనాయుడు అన్నారు. నెల్లిమర్ల మండలం చంద్రమ్మపేటలో గురువారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీశారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. 45 రోజులు పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. వైద్యరంగంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకొచ్చారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ అంబళ్ల సుధారాణి, జెడ్పీటీసీ గదల సన్యాసి నాయుడు, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి అంబళ్ల శ్రీరాములు నాయుడు, వైస్ ఎంపీప పతివాడ సత్యనారాయణ, సర్పంచి కర్రోతు వెంకటరమణ, తహశీల్దార్ ధర్మరాజు, ఎంపీడీఓ రామారావు పాల్గొన్నారు.

సచివాలయ పరిధిల జగనన్న ఆరోగ్య సురక్ష



విశాలాంధ్ర-తెర్లాం: సచివాలయం పరిధి లో జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో నిర్వహించవలసిన విధులు, చేయాల్సిన ఏర్పాట్లపై సచివాలయం 2లో సచివాలయం సిబ్బంది, వాలంటీర్లతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రేపటి కార్యక్రమ విధులలో, చేయవలసిన ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకోబడుతుంది కావున కార్యక్రమం విజయవంతం చేయడానికి సమిష్టిగా సహకరించుకొని విజయవంతం చేయాలని పనులను దగ్గరవుండి అంతా సజావుగా జరిగేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ ఈ.ఓ.కి ఆదేశించారు.

వల్లంపూడి పీఎస్‌ను సందర్శించిన డీఎస్పీ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలోని వల్లంపూడి పోలీస్ స్టేషన్ ను గురువారం విజయనగరం సబ్ డివిజన్ డిఎస్పీ ఆర్. గోవిందరావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్లోని అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై ఎస్సై కోనేటి రాజేష్ కు పలు సూచనలు చేసారు. రౌడీ షీటర్లు ఎవరైనా ఉంటే విచారణ జరిపి కౌన్సిలింగ్ చేయాలన్నారు. ప్రస్తుతం చైన్ స్నాచింగ్ ఎక్కువగా జరుగుతున్నందున పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి పోలీసు సత్ ప్రవర్తనతోమెలగాలన్నారు.అనంతరం సోంపురం జంక్షన్ లో వాహనాలను తనిఖీ చేసి కేసులు నమోదు చేసారు.

సుభద్ర గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష : డిఐఒ

విశాలాంధ్ర-బలిజిపేట/బెలగాం : బలిజిపేట మండలం సుభద్ర గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష (జెఎఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎంపిడిఒ కె. విజయలక్ష్మితో కలసి అక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందజేస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. రిజిస్ట్రేషన్, స్పాట్ సర్వే విభాగం, వైద్యులు తనిఖీ విభాగం, ల్యాబ్ పరీక్షలు, ఫార్మసీ కౌంటర్లను పరిశీలించి, నిర్దేశించిన మార్గదర్శకాలను ఏ మేరకు అమలు చేస్తున్నదీ పరిశీలించారు. ఎంతమందికి టోకెన్లు అందజేశారు, అక్కడ స్పాట్ సర్వేలో ఎంతమందికి నమోదు చేసి తనిఖీలు నిర్వహించారు, మొత్తం చేపట్టిన వైద్య పరీక్షలు, ఒపి నమోదు తదితర అంశాలపై సిబ్బందిని ఆరా తీశారు. మందులు వినియోగించు విధానాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్నారు. అక్కడ ప్రజలతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కంటి వైద్య శిబిరంలో ఎంతమందికి తనిఖీలు జరిపారు, కళ్లజోళ్ళ వివరాలపై ఆరా తీశారు. అంగన్వాడీ స్టాల్ ను పరిశీలించారు. ప్రజల ఆరోగ్య సమస్యలు పూర్తి గా తెలుసుకొని, అవస రమైన చికిత్స అందజేయాలన్నారు. జెఎఎస్ కార్యక్రమానికి సూచించబడిన మార్గదర్శకాలను సిబ్బంది ఖచ్చితంగా పాటించి ప్రజలకు వైద్య సేవలందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు ఎం. శివగాయత్రి, డి. క్రాంతి కిరణ్మయి, స్పెషలిస్ట్ వైద్యులు, పంచాయతీ సెక్రటరీ బి. మోహనరావు, వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

మత్తు పదార్ధాలు, బాలికలు చట్టాలపై అవగహన



విశాలాంధ్ర -భోగాపురం : భోగాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నేరాలు, మత్తు పదార్ధాలు, బాలికల చట్టాలపై ఎస్ ఐ సూర్యకళ గురువారం అవగహన సదస్సు నిర్వహించారు. మత్తు పదార్ధాల పై అవగాహన, దుష్పరిణామాలు గురించి, మత్తు పదార్ధాల వినియోగం ద్వారా పిల్లల పై చేడు ప్రభావం, చట్టాల పై అవగాహన గూర్చి ఆమె పిల్లలకు వివరించారు. మత్తు పదార్ధాల వల్ల మానసిక రుగ్మతకు గురికాకుండా పిల్లలను సక్రమమైన మార్గంలో నడవవలసి విషయాల పై అవగాహనా కల్పించారు. బాలికలు బాగా చదువుకోవాలని, చట్టాలపై ఇతరులకు అవగాహన కల్పించేలా ఉండాలని అన్నారు. బాలికలు, మహిళలు హింసకు గురైతే వెంటనే హెల్ప్‌లైన్ నంబర్ 181కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బాలికలు ఏ విషయమై ఇబ్బంది పడితే వెంటనే నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలన్నారు. సమాజంలో ప్రస్తుతం జరుగుతున్న నేరాల గురించి వివరించారు. పాఠశాల దశ నుండే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని ప్రణాళిక ప్రకారం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గొల్లలములగం సచివాలయ పరిధిలో జేఏఎస్



విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలం గొల్లల ములగం సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష క్యాంపు ప్రారంభోత్సవం చేసిన చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షరాలు ఇప్పిలి వెంకట నర్సమ్మ, చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, గొల్లలములగం సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు.. సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఆరోగ్య భరోసా దక్కుతుందని ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది అడిగి తెలుసుకుంటారు. అవసరుమైన వారు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియుజేస్తారు ఆరోగ్యశ్రీ సేవలను వివరిస్తూ ప్రత్యేక బ్రోచర్‌ను వాలంటీర్లు అందజేస్తారు ఇందులో వైద్యులు, ఇతర సుబ్బంది ప్రజులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారు. కార్యక్రమంలో చీపురుపల్లి మండల పరిషత్ అధ్యక్షరాలు ఇప్పిలి వెంకటనర్సమ్మ, చీపురుపల్లి మండల జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, విజయనగరం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, యువనాయకులు బెల్లాన వంశీకృష్ణ, గొల్లలములగం సర్పంచ్ కరిమజ్జి శ్రీనివాసరావు, తహసీల్దార్ యమ్. సురేష్, యమ్.ఈ.ఓ. బిసినాయుడు, ఈ.ఓ.పి.ఆర్.డీ అన్నపూర్ణ దేవి, అంగన్వాడీ పి.ఓ. రాజేశ్వరీ, పంచాయతీ కార్యదర్శులు, సిహెచ్ఓ కమలకుమారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, చీపురుపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, రామలింగపురం సచివాలయ సోషల్ మీడియా కన్వీనర్ రౌతు భాస్కర్, 104 సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

2(ఎ) ఆర్మీ బాలికల బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి బాలికల ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో 2(ఎ) బాలికల బెటాలియన్ ఎన్.సి.సి విజయనగరం, సుబేదార్ మేజర్ రామదాత్, జి.సి.ఐ సరిత ఆధ్వర్యంలో బాలికల ఎంపిక నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలో భాగంగా సీతం, సత్య విద్యా సంస్థల బాలికలు 150 మంది పాల్గొనగా పరుగు పందెం, ఎత్తు, బరువు, మౌఖిక పరీక్ష, చేతులు, కాళ్ల కదలికల పరిశీలన ఆధారంగా 50 మందిని ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపిక కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ గోపేంద్ర, సుబేదార్ మేజర్ రామదాత్ మరియు జి.సి.ఐ సరిత పర్యవేక్షణలో జరిగింది. సుబేదార్ మేజర్ రామ్ దత్ మాట్లాడుతూ, ఎన్.సి.సి కోర్సును జేఎన్టీయూ జీవీ ఆర్23 రెగ్యులేషన్లో పెట్టడం జరిగింది. మీరందరూ ఈ ఎన్.సి.సిలో ఎంపికైనందుకు క్రెడిట్ పాయింట్స్ పొందుతారు అని విద్యార్థులకు చెప్పారు. ఎంపికైన బాలికలను సత్యా విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్. మజ్జి శశిభూషణ్ రావు అభినందించారు.ఈ కార్యక్రమంలో సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి. రామమూర్తి, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి దేవమణి , ఎన్.సి.సి ఆఫీసర్ కెప్టెన్ ఎన్. సత్యవేణి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్. ప్రశాంత్, సి. ఎస్.ఓ సత్యనారాయణ, పి.డి జె.మహేశ్వర రావు పాల్గొన్నారు.

సీతం లో శారీరక, సాంకేతిక సమతౌల్యం' పై అవగాహన

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజనీరింగ్ కళాశాలలో"శారీరక, సాంకేతిక సమతౌల్యం" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్కిల్ ఇన్స్పెక్టర్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్, బి వెంకటరావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరిక, మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని, అలాగే విద్యార్థి దశ నుంచి అందరూ వ్యాయామం చేయాలని, సాంకేతికతను సక్రమంగా ఉపయోగించుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల లో వీడియోలు చూస్తూ సమయాన్ని వృధా చేస్తున్నారని,పుస్తకాలు చదివే అలవాటును మర్చిపోతున్నారని, కాబట్టి మీరంతా మంచి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని, పుస్తకాలు మంచి స్నేహితులుగా ఉంటాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తల్లిదండ్రులు పిల్లల కోసమే బ్రతుకుతారని,చెడు సహవాసాల వలన కొంతమంది ఆత్మహత్య చేసుకొని తల్లిదండ్రులకు బాధను మిగిల్చుతున్నారని, విద్యార్థులు జీవితము యొక్క విలువను తెలుసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యాబుద్ధులు చెప్పిన గురువులు మన జీవితంలో మనకు అవసరం అని,అందరితోనూ స్నేహం చేయడం మంచిది కాదని నిజమైన స్నేహితులు ఒకరు ఉన్న చాలని అన్నారు. స్నేహంలో మూడు రకాలని విఫల స్నేహం,సఫల స్నేహం, సుఫల స్నేహం అని వాటిని వివరించారు. కొంతమంది చెడు స్నేహం వలన మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని, ఆ మత్తులో విచక్షణ లేకుండా తప్పుడు పనులు చేస్తున్నారని, ఇది సమాజానికి ప్రమాదకరమని, మీరంతా మంచి విద్యార్థులుగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, దేశానికి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు, ప్రిన్సిపాల్ డి.వి.రామమూర్తి, మొదటి సంవత్సరం విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలత, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

జనసేన ఫ్లెక్సీల తొలగింపుపై ఆ పార్టీ నాయకుల ఆందోళన

విశాలాంధ్ర-బొబ్బిలి : బొబ్బిలిలో మున్సిపాలిటీ అధికారులు కుంటి సాకులు చెప్పి, కేవలం జనసేన పార్టీ ఫ్లెక్సీలను మాత్రమే తొలగించినందుకు వెంటనే జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు, పల్లెం రాజా, సంచాన గంగాధర్, రేవెళ్ల కిరణ్, హరిచరణ్, శ్రీను, శివ శంకర్, వెంకటరమణ, జగన్ వెంటనే మున్సిపల్ ఆఫీస్ కి వెళ్లి జనసేన ఫ్లెక్సీలను మాత్రమే ఎందుకు తొలగించారో చెప్పాలని , ఎవరో వైస్సార్సీపీ పార్టీ నాయకుడు వైవీ సుబ్బారెడ్డి బొబ్బిలి వస్తున్నారని జనసేన ఫ్లెక్సీలను తియ్యడం ఏంటని, కక్ష్యపూరితంగా జనసేన ఫ్లెక్సీలను మాత్రమే తియ్యడం ఏంటని, బొబ్బిలి లో వైస్సార్సీపీ పార్టీ ఫ్లెక్సీలను మాత్రం ఉంచి మిగతా పార్టీ ఫ్లెక్సీలను తొలగించడం ఏంటని, బొబ్బిలిలో ఇలాంటి విష సంస్కృతికి దారి తియ్యొద్దని రాష్ట్ర కార్యదర్శి బాబు పాలురి టీపీవో ని ప్రశ్నించారు. అలాగే ఈ సమస్యపై బొబ్బిలి మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. బొబ్బిలి వైసిపి నాయకులు వైవి సుబ్బారెడ్డి వస్తున్నాడంటే, మా పారాధి బ్రిడ్జి బాగు చెయ్యండి, మా పూల్ బాగ్ రోడ్డు పూర్తి చెయ్యడానికి నిధులు ఇప్పించండి, దారి మళ్లించేసిన పంచాయితీ నిధులను తిరిగి పంచాయతీలకి ఇప్పించండి, మా గ్రోత్ సెంటర్ కు కొత్త కంపెనీలను తీసుకురండి, మా బొబ్బిలి రైతుల కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చెయ్యండి అని అడిగే దమ్ము లేదు గాని..మీ వైసిపి బాసులు వస్తున్నారని, వాళ్లని సంతోషపెట్టడం కోసం జనసేన ఫ్లెక్సీల మీద టార్గెట్ చేసే పిచ్చ ఆలోచనలను మానుకోవాలని బాబు పాలూరు హితవు పలికారు.

13న రైతుభరోసా కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నెల్లిమర్ల మండగుంపాంలో ఈనెల 13న రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్ భవనాలు ప్రారంభించనున్నట్లు వైస్ ఎంపీపీ పతివాడ సత్యనారాయణ వెల్లడించారు. కొండగుంపాం సచివాలయంలో గురువారం సర్పంచి పతివాడ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదు ఈ భవనాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. అదే రోజు గ్రామంలోని ఉన్నత పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమాలను మండలంలోని నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.